జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :212 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 13 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

బంగారం ధరలకు భారీగా రెక్కలు

ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు

ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది.





# ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి:** ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది.

ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్




మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత

ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్

71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి

సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల



2లో..

## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి

సుప్రీం తీర్పుతో 10బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల

ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది.

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి





2లో..

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి

కేంద్రహోంమంత్రి అమిత్ షా



2లో..



2లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు ఐకెపి సెంటర్లలోనే అమ్ముకోవాలి

సిరిపిఉరం తాగునీటి సమస్యపరిష్కరిస్తా

స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడి

ఫిరాయింపుల బాగతం బిఆర్‌ఎస్‌దే ఫిరాయించిన వారికి మంత్రిపదవులు కట్టబెట్టారు పల్లా రాజేధ్వర రెడ్డి అనవసర వాగుడు మానాలి ఘాటుగా విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

2లో..





2లో.. 2లో..

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

ఎమ్మెల్యే హరీష్ రావు అనుమానం

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

హైదరాబాద్: 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థల భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుత బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముకుంటున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరువేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జనగామ:** రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని శ్రీహరి అన్నారు..లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు 2320 రూపాయలు, దొడ్డ రకానికి 2300రూపాయల మద్దతు ధర అందిస్తున్నట్లు వెల్లడించారు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిరిపురం గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉన్న విషయం నా దృష్టికి వచ్చిందని వారం రోజులలో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని అన్నారు. జనగామ నుండి జీడికల్ రోడ్డు జూన్ లోగా పూర్తి చెస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు-? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

న్యూఢిల్లీ:రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

విజయవాడ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు- పొడిచింది. మోడీ దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

# అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం



**న్యూఢిల్లీ:** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది.
శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ముంబై: ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. 12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్ర్యం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి
స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్యం÷-ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

## ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాదం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యవహారం ప్రహసనంగా మారుతోంది.



# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

### మద్దతు ధరలను పట్టించుకోని అధికారులు

### దళారులకు తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన దుస్థితి

**కాకినాడ:** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతు న్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 రోజుల నుంచి వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 12 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి.43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. కాని ఇందులో వంద మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా నేటికీ కొనుగోలు చేయలేదు. ధాన్యం సేకరణకు జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసినా రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ నెల మూడు నుంచి కొనుగోళ్లను ప్రారంభించామని అధికారులు ప్రకటించినప్పటికీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధించడం, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది రాకపోవడంతో అన్నదాతలకు దిక్కుతోచడం లేదు. వాతావరణ మార్పులు, ధాన్యం నిల్వ చేసుకునే వెసులుబాటు-లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ కేవలం 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌లో కాకినాడ జిల్లాలో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండించారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, తేమ శాతం తదితర నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోపక్క సిబ్బంది కూడా కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో రావడం లేదు. గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వేతనాలు కూడా ఇవ్వకపోవడంతో చాలామంది విధులకు గైర్హాజరవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిచోట్ల సిబ్బంది హాజరవుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు కేంద్రాల నుంచి 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం కేంద్రాల పనితీరుకు నిదర్శనం.
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలు రూ.2,300, ఎ-గ్రేడ్ రకానికి రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించింది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 75 కిలోలకు సాధారణ రకానికి రూ.1725, ఎ-గ్రేడ్ రకానికి రూ.1740 రావాల్సి ఉంది. కానీ దళారులు రూ.1,400 మించి కొనుగోలు చేయడం లేదు. కోతలు కోసిన తర్వాత తేమ శాతం ఎక్కువగా చూపించి రూ.1000కే అడుగుతున్నారని పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు రైతులు చెబుతున్నారు. బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటి-కై-నా
ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను అందుబాటు-లోకి తీసుకొచ్చి నిబంధనలను సడలించి మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా
చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఇంకా సేకరించడం లేదని రైతులు వాపోతున్నారు. సాధారణ రకం మద్దతు ధర ప్రకారం (75 కిలోలు) రూ.1,740 అని చెబుతున్నారు. ప్రయివేటు వ్యాపారులకు రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చింది. ఒక్కో బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలు సడలించి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలి.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటు- వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. తేమ శాతం పేరుతో వారు తక్కువ ధర చెల్లిస్తున్నారు.

## అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

**నిజామాబాద్:** తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల ప్రక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే
కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు.

ఎడిటర్ : సి. శేఖర్ యం

# చౌకదుకాణము సీజ్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం శీలం వారి పల్లె గ్రామం చౌక దుకాణం దుకాణం నెంబర్ 1112002 తనిఖీ చేసిన ఎన్ ఫోర్స్ మెంట్ బద్వేల్ డిప్యూటీ తాసిల్దార్ శివ శంకర్. ఫుడ్ ఇన్స్పెక్టర్ గీత ప్రసాద్ రెడ్డి. ఎం ఆర్ ఐ గోపవరం ఐ డి ఐ లక్ష్మి తనిఖీ చేసి షాపులో 4897 కేజీలు బియ్యం మరియు 128 కేజీల చక్కెర (వేరియేషన్) చక్కెర మరియు బియ్యం తక్కువ ఉండడంతో షాపును సీజ్ చేశారు.



# జ్యోతుల నెహ్రూ తిరుమల పర్యటనలో మెరిసిన తిరుమల టిడిపి సీనియర్ నాయకులు పవన్ కుమార్.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



తిరుమల తిరుపతి దేవస్థాన (టిటిడి) పాలక మండలి సభ్యుడు, టీడీపీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ శనివారం ఒక సాధారణ భక్తుని లాగ కళ్యాణకట్ట క్యూలైన్‌లో వెళ్లి తలనీలాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత జ్యోతుల నెహ్రూ తిరుమలలోని పి . ఏ.సి -1 వసతి సముదాయాన్ని సందర్శించి, భక్తుల అందుతున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. శుభ్రత, నీటి సదుపాయం, భద్రత వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. .ఈ నేపథ్యంలో టీడీపీకి చెందిన ప్రముఖ నాయకుడు తిరుమలలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందిన పవన్ కుమార్ అలియాస్ పాండు, జ్యోతుల నెహ్రూ పర్యటన కార్యక్రమంలో అన్ని తానై చూసుకోవడంతో తిరుపతి రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న ఆదోని పట్టణానికి చెందిన బూదూరు శ్రీనివాస్....

**.కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన బూదూరు శ్రీనివాస్ ఈరోజు చిత్తూరు నగరంలో విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చిత్తూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మరియు ఉగాది పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేసిన సామాజిక సేవాకర్తలను గుర్తించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరానికి చెందిన సోమల రాజు ఫౌండేషన్ అధినేత శివరాజు పిహెచ్డి వారు ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్ర, కేరళ వివిధ రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అలాగే ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శిగా ( కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా) జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలను తిరుగుతూ ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గత ఏడు సంవత్సరాలుగా పర్యటించడం జరిగినందువల్ల ఈ యొక్క అత్యుత్తమ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుతో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శి బూదురు శ్రీనివాసులు తెలిపారు.

## .కడపలో నిర్మించే తెలుగుదేశం పార్టీ కార్యాలయం నమూనా పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప నగరంలో నిర్మిస్తున్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నమూనా చిత్రాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. పార్టీ భవిష్యత్ తరాలకు సేవలందించే విధంగా భవన నిర్మాణ శైలిని రూపొందించినందుకు చంద్రబాబు నాయుడు గారు అభినందించారు. అలాగే కడప నగరంలో మే 27, 28, 29వ తేదీల్లో జరగనున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి సంబంధించిన పనులపై కార్యాచరణ పై జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించడం జరిగింది. ఈసారి జరిగే మహానాడు అత్యద్భుతంగా జరగాలని దానికి కావాల్సిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత , పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి , కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి , మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ , కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి , ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి , జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి గారు, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది.శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో

స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే.ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి విశేష పూజలు

**అమ్మవారికి బంగారు మంగళ సూత్రల బహుకరణ**

**మాచర్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 12**



: పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని జమ్మలమడక రోడ్డులో కొలువుదీరిన శ్రీ గంగా పార్వతీ వర్ధిని సమేత చింతల రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులు శనివారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన జూలకంటి దంపతులను వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన చింతల రామలింగేశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు గొలుసుతో కూడిన మంగళ సూత్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆలయం వెనుక భాగంలో ఉన్న యాగశాల ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి, గాయత్రి హోమాలలో పాల్గొని, వేదోక్తంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే జూలకంటి, ఆయన సతీమణి శోభారాణిని ఘనంగా ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలే ముందు..
## తరవాతే మిగతా పనులు

వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.

అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం

నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది.

# వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

న్యూఢిల్లీ: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు

చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

# హామీల అమలులో రేవంత్ విఫలం

హైదరాబాద్: రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు.

రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది. హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూనే ఉంటు-ంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.

# రాజకీయ లబ్ది కోసం లేనిపోని ఆరోపణలు

హైదరాబాద్: ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటు-న్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని అద్దంకి దయాకర్ గుర్తుచేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఈ÷ఖ కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని అద్దంకి దయాకర్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని మండిపడ్డారు.

ఉదయం న్యూస్



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఎనిమిదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.

**ఉదయం న్యూస్: నంద్యాల జిల్లా**



నందికొట్కూరు మండలం 10 బొల్లవరం గ్రామంలో శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము, ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని 8వ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవమును కాలూరి లోకేష్, భార్య వాణి దంపతులు జరిపించారు. ఆలయ పూజారులు బాలకృష్ణ శర్మ, మనోహర్ శర్మ మంత్రోచరణ పఠిస్తుండగా వీనుల విందుగా ఆలకిస్తూ భక్తులు తరించారు. అనంతరం స్వామివార్ల అక్షింతలను అర్చకులతో భక్తులు తలపై చల్లించుకొని , నైవేద్యంగా పెట్టిన పండ్లను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. వందలాదిమంది భక్తుల గోవింద నామస్మరణంతో ఆలయం దద్దరిల్లిపోయింది. అలాగే కుటుంబ సభ్యులు కుమ్మరి వీరన్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్వామివారి వార్షికోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తోపుడు బండ్లను సైతం వదలని కూటమి ప్రభుత్వం,

## తోపుడు బండ్లకు అధిక జకాత్ ను తగ్గించాలని ధర్నా: వీధి విక్రయాదారుల సంఘం (ఏఐటియుసి)

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజలపై భారాలపై భారాలు వేస్తుందని, చివరకు తోపుడు బండ్లను సైతం వదలడం లేదని, శనివారం రోజున వీధి విక్రయదారుల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో తోపుడుబండ్ల కు అధికంగా జకాత్ వసూలు చేస్తున్నారని, తక్షణమే తగ్గించాలని కోరుతూ తోపుడు బండ్ల వారిని కలుపుకుని సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ విక్రయదారుల సంఘం (ఏఐటీయూసీ) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్,పెద్దయ్య, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మ గురుడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తోపుడుబండ్లకు జకాత్ రూ 20 రూపాయలు వసూలు చేసే వాళ్ళని, కాలి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతలు జకాత్ వేలంపాటను దక్కించుకున్న తర్వాత తోపుడుబండ్లకు రూ 30 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. చిన్న బతుకులైన తోపుడు బండ్ల వారి నుండి అధికంగా వసూలు చేస్తున్నారని, తోపుడు బండ్ల వారు ఉదయం నుండి సాయంకాలం వరకు సరుకును అమ్మితే వారికి అంతా పోగా కేవలం 200 రూపాయలు మిగులుతుందని, ఒక్కొక్కసారి సరుకు మిగిలి అప్పుల పాలవుతున్నారని వారి జీవితల గడవక దుర్భరమైన జీవితాలు గడుపుతూ చాలీచాలని వచ్చే డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని వాడు తెలిపారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ప్రజలపై ఎటువంటి భారాలు వేయమని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు,పాల ధరలు, నిత్యవసర ధరలు,డీజిల్, పెట్రోల్

ధరలు,మందుల ధరలు, గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని వార్తలు తెలిపారు.

కాబట్టి చిన్న బతుకులైన తోపుడు బండ్ల వారి నుండి అధికంగా వసూలు చేసే జకాత్ తగ్గించడానికి నియోజకవర్గం శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ విక్రదారుల సంఘం నాయకులు శేఖర్, విజయ్, ఇసాక్, రవి, శారద, రమేష్, వీరేష్, రమేష్, పరమేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు

# గుడికి లక్ష రూపాయల విరాళం

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఇచ్చిన 22 వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను వనపర్తి పట్టణం 22 వ వార్డు శ్వేతా నగర్ లోని శ్రీ మర్రి చెట్టు బాల ఆంజనేయ స్వామి ధ్వజస్థంబ మరియు నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవా కార్యక్రమంలో పాల్గొన్న 22వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి నవగ్రహల పూజ లో పాల్గొని అనంతరం ధ్వజస్తంభ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి పాలుపంచుకోవడం జరిగింది. మెకానిక్ శ్రీనుని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మెకానిక్ శ్రీను మర్రిచెట్టు బాల ఆంజనేయ గుడికి 100000/- ఒక్క లక్ష రూపాయల విరాళం ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.

# పల్లెనిద్రకు ప్రజల స్పందన భేష్

- బందరువానిపేటను బాగు చేసే బాధ్యత నాది
- గ్రామంలోని సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర
- అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో అన్ని పనులు చేపడతాం
- సముద్రంలోకి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తాం
- అన్ని సౌకర్యాలతో కూడిన అధునాతన కాలనీని నిర్మించేందుకు కృషి చేస్తా
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**(గార)ఉదయం న్యూస్ ప్రతినిధి**

మండలంలోని బందరువానిపేటను అన్ని విధాలుగా బాగు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ హామీనిచ్చారు. మండలంలోని బందరువానిపేటలో శుక్రవారం పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ఉదయం సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. అనంతరం గ్రామంలో గ్రామ ప్రజలతో రచ్చబండ వద్ద మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, స్థానిక అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించామని తెలిపారు. గ్రామంలో శ్మశానవాటిక, లైటింగ్ హౌస్, సముద్రతీర ప్రాంతం, కాంపౌండ్‌వాల్, శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకు పరిశీలించానని చెప్పారు. గ్రామంలో సమస్యలను తెలుసుకునేందుకు పల్లెనిద్ర చేసినట్టు వివరించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీ రామారావు ఈ ప్రాంతంలో రెండు మార్లు పర్యటించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ఆనాటి తరువాత ఇక్కడ సౌకర్యాలు ఏవీ ఇక్కడ కల్పించలేదని, ఎన్టీఆర్ స్ఫూర్తితో సముద్రంలోకి వెళ్లి చేపలను ఒడ్డుకు మోసుకొని వచ్చేందుకు, మార్కెట్‌కు తరలించేందుకు మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యక్షంగా చూశానన్నారు. సముద్రంలో కొంత దూరం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని వివరించారు. రోడ్డు కొట్టుకుపోకుండా రాళ్లతో నిర్మాణాలు చేపడతామని చెప్పారు. దీంతో చేపలను ఎక్కువ దూరం మోసే పరిస్థితిని బయట పడవచ్చునని అన్నారు. గ్రామంలో ఎక్కువ మంది మంచినీటి కుళాయిలకు మోటార్లు బిగించిన పరిస్థితిని పరిశీలించానని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో సర్వే చేసి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, వెంటనే మోటార్లు తొలగించకుంటే కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్‌ను అందజేస్తామన్నారు. గ్రామంలో చాలచాలని ఇళ్లల్లో ప్రజలు అనేక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని త్వరలో గ్రామంలో అన్ని సదుపాయాలతో కూడిన కాలనీని నిర్మించేందుకు తన వంతు కృషి

చేస్తానన్నారు. ఈ కాలనీలను ప్రభుత్వం నిర్మించి ఇస్తుందా... లేది బిల్లులు చెల్లిస్తే లబ్ధిదారులే నిర్మించుకుంటారా అన్నది త్వరలో ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీనిచ్చారు. గ్రామంలో తన దృష్టిని వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే బాధ్యతను నాది అంటూ ప్రజలకు హామీనిచ్చారు. తొలి రోజు పల్లె నిద్ర కార్యక్రమానికి సహకరించిన స్థానిక అధికారులకు, సచివాలయ సిబ్బందికి, ప్రజలు ఎమ్మెల్యే గొండు శంకర్ పేరుపేరును కృతజ్ఞతలు తెలిపారు.

# నట్టేండలో చెంగు చెంగున చెక్ డ్యామ్ లు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఏప్రిల్ నెల మండుటెండల్లో సైతం మత్తడి దుంకుతున్న గోనేపల్లి చెక్ డ్యామ్‌కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితానికి ఇది మరో సజీవ సాక్ష్యం.ఎవరు ఏమన్నా కాళేశ్వరం ప్రాజెక్ట్ ముమ్మాటికి తెలంగాణకు జీవధార, పంట పొలాలకు ప్రాణధార.ఏప్రిల్ 12 ఇంత ఎండలో దుంకుతున్న చెక్ డ్యామ్ ను చూసి ఆనందం వ్యక్తం చేసిన హరీష్ రావు.

సిద్దిపేట నియోజకవర్గం లో వడ గండ్ల వర్షాలకి నష్ట పోయిన పంటను పరిశీలించే క్రమం లో గొనెపల్లి బ్రిడ్జ్ వద్ద మత్తడి దుంకుతున్న చేక్ డ్యామ్ ను చూసి ఆగి చూసి సంతోషం వ్యక్తం చేసిన హరీష్ రావు.

# కమ్మేసిన పొగ మంచు

## ఇబ్బందులు పడ్డ వాహనచోదకులు..

**డుంబ్రిగుడ ఏప్రిల్ 12( ఉదయం న్యూస్:**



మండలంలోని అరకు పాడేరు ప్రధాన రహదారిలో శనివారం తెల్లవారుజామున నుంచి సుమారు 7 గంటల వరకు పొగ మంచు కమ్మేసి ఉండడంతో రాకపోక వాహన చోదకులు రహదారి పూర్తిగా కనిపించకపోవడం వల్ల కాస్త ఇబ్బంది పడినట్లు ఆయా వాహన చోదకులు అన్నారు. వేసవికాలం ప్రారంభంలో కూడా పొగ మంచు కమ్ముకొని ఉండడం ప్రయాణికులకు కాస్త ఆశ్చర్యం కలిగింది. రాకపోక వాహన చోధకులు ప్రయాణించేటప్పుడు పూర్తిగా రహదారి కనిపించకపోవడంతో కాస్త ఇబ్బంది పడ్డారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన మద్దికేర కస్తూరిబా విద్యార్థులు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన మద్దికేర లో గల కస్తూరిబా పాఠశాల యందు శనివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటారు.ఈ సందర్భంగా మద్దికేర కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాలలో 35 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎల్.బి పావని అనే విద్యార్థి 470 మార్కులకు గాను 415 మార్కులు సాధించిందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాలలో 13 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, రెండవ సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో జే.ఈశ్వరి 913 మార్కులు సాధించారని ఎస్.ఓ జ్యోతి రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్.ఓ జ్యోతి రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,బోధన సిబ్బందికు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటర్ ఫస్టియర్లో 423/ 440 మార్కులతో కాలేజీ టాపర్ గా పూజిత.

**మంత్రాలయం న్యూస్: ఉదయం న్యూస్:**



మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన ఈనాడు రిపోర్టర్ శ్రీధర్ స్వామి సుధామణిల కూతురు జే. పూజిత ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో 423/440 మార్కులతో కాలేజీ కాలేజీ టాపర్ గా నిలిచి ప్రతిభ చాటింది.కర్నూలులోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో 2024, 25 సంవత్సరానికి గాను ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి ఫస్ట్ ఇయర్ ఫలితాలలో కర్నూలు శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలలో బైపిసి ఫస్ట్ ఇయర్ చదువుతున్న జే. పూజిత 440 మార్కులకు గాను 423 మార్కులతో కాలేజీ ఫస్ట్ వచ్చి, టాపర్ గా జే పూజిత నిలిచిందని కాలేజీ ప్రిన్సిపాల్ వాసు బాబు తెలిపారు .ఫస్ట్ ఇయర్ బైపిసి లో కాలేజీ టాపర్ గా నిలిచిన పూజితను కళాశాల యాజమాన్యం వాసు బాబు, అధ్యాపకులు శివ కుమారి,వనజ, రామకృష్ణ కల్పన, శివాని శాస్త్రి , ఫయాజ్ ,రామ్ , స్వర్ణలత, షాహిదా, సత్య , సుకన్య, సంధ్య తదితరులు అభినందించారు.

# కోదండరామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఒంటిమిట్టలో కోదండరామయ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతోంది. ఈ వేడుకకు సీఎం చంద్రబాబు దంపతులు హాజరయ్యారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సీఎం దంపతులతో పాటుగా టీటీడీ ఛైర్మన్, ఈవో పాల్గొన్నారు. అంతకుముందు కళ్యాణవేదిక వద్ద ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. స్వామీ, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఎదురెదురుగా ఉంచి పూలమాలలు మార్చుకునే ప్రక్రియనే ఎదుర్కోలు ఉత్సవం అంటారు.

# ఎల్ ఆర్ఎస్ గడువు ఇచ్చినందుకు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు:

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎల్ ఆర్ఎస్ రాయితీ గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుందనీ దీనివల్ల మరికొంత సమయం లబ్ధిదారులకు దొరుకుతుందని, తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్ లో విలేకరులతో మాట్లాడుతూ. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్, రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు గత నెల 31తో ముగిసిందనీ, దీంతో ఏప్రిల్? 30వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మరో నెల రోజుల పాటు 25 శాతం రిబేట్? వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం మంచి సౌకర్యం కల్పించిందన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని గడువు పొడిగించడం లబ్ధి చేకూరడం మంచి విషయమని ఈ సందర్భంగా, తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది.శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది.

# చౌకదుకాణము సీజ్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం శీలం వారి పల్లె గ్రామం చౌక దుకాణం దుకాణం నెంబర్ 1112002 తనిఖీ చేసిన ఎన్ ఫోర్స్ మెంట్ బద్వేల్ డిప్యూటీ తాసిల్దార్ శివ శంకర్. ఫుడ్ ఇన్స్పెక్టర్ గీత ప్రసాద్ రెడ్డి. ఎం ఆర్ ఐ గోపవరం ఐ డి ఐ లక్ష్మి తనిఖీ చేసి షాపులో 4897 కేజీలు బియ్యం మరియు 128 కేజీల చక్కెర (వేరియేషన్) చక్కెర మరియు బియ్యం తక్కువ ఉండడంతో షాపును సీజ్ చేశారు.

# డిసెంబర్ 27 నుంచే అమలు..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఆ స్కీమ్‌లో కొత్తగా చేరేందుకు అవకాశం లేదు. ఇంటర్నేషనల్ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేసినట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అందుకు గల కారణాలను వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈక్విటీల్లోనూ కొన్ని స్కీమ్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అలాంటి వాటిల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన పలు స్కీమ్స్ ఉన్నాయని చెప్పవచ్చు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ నుంచి ఇంటర్నేషనల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. తమ ఏఎంసీ నుంచి వచ్చిన ఇంటర్నేషనల్ ఫండ్స్‌లోని ఓ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది.

అంటే ఇకపై ఆ ఫండ్‌లో కొత్తగా ఇన్వెస్ట్ చేసేందుకు ఉండదు. ఇప్పటికే సబ్‌స్క్రైబ్ చేసుకున్న వారికి మాత్రమే ఫండ్ నిర్వహణ ఉంటుంది. అదే ఎస్‌బీఐ ఇంటర్నేషనల్ యాక్సెస్ యూఎస్ ఈక్విటీ ఫండ్




ఆఫ్ ఫండ్ ఈ ఫండ్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆగిపోయాయి. అందుకు ప్రధాన కారణం ఉంది. ఇప్పటికే ఈ పథకంలో పరిమితి మేర పెట్టుబడులు వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ దాటకూడదనే ఉద్దేశంతోనే కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆపేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది.

ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసు ద్వారా ఈ విషయాన్ని తెలియజేసినట్లు ఎస్‌బీఐ ఫండ్ హౌస్ తెలిపింది. డిసెంబర్ 27, 2024 నుంచే కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపింది. లంప్‌సమ్ పెట్టుబడుల ద్వారా సబ్‌స్క్రిప్షన్లు (అదనపు కొనుగోళ్లు, స్విచ్ ఇన్స్ సహా), ఐడీసీడబ్ల్యూ బదిలీ కోసం సిప్, ఎస్‌టీపీ ద్వారా కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేయబడతాయని నోటీసులో పేర్కొంది. డిసెంబర్ 26వ తేదీ కట్ ఆఫ్ టైమ్ తర్వాతనే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చేస్తాయని గుర్తు చేసింది. బదిలీ వంటి ప్రస్తుత సిస్టమాటిక్ రిజిస్ట్రేషన్లు తదుపరి నోటీసు వచ్చే వరకు పథకం కింద కొనసాగుతాయని పేర్కొంది. అలాగే స్కీమ్ పరిధిలో జరిగే బదిలీలు కొత్త రూల్స్ వర్తించవని తెలిపింది. అలాగే ఇతర షరతులు, నిబంధనలు ఏమీ మారవని స్పష్టం చేసింది.

# ఐఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీ పడుతుందా?

పెద్ద పెద్ద నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేయగానే నిమిషాల వ్యవధిలో ఉన్న చోటికి వచ్చి పికప్ చేసుకుంటాయి. అయితే, ఇటీవల సోషల్ మీడియా వేదికగా యాప్స్ ఛార్జీలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఆండ్రాయిడ్ డివైజ్‌ల కంటే ఐఫోన్‌లోని యాప్స్ ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నాయని ఫోటోలతో సహా కొందరు పోస్టులు పెడుతున్నారు.

సిటీల్లో ఉండే వారికి క్యాబ్ సర్వీసుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా కంపెనీలు క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేసుకున్న నిమిషాల వ్యవధిలో ఉన్న చోటుకే వచ్చి పికప్ చేసుకుంటాయి. తాము ఎంచుకున్న గమ్య స్థానాలకు చేరుస్తాయి. బుక్ చేసుకునే సమయంలోనే ఎంత ఛార్జీ అవుతుందని చెబుతాయి. బైక్, ఆటో, కార్, మినీ బస్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. దేని ఛార్జీలు దానికే ఉంటాయి. అయితే, కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఈ క్యాబ్ ఛార్జీల విషయంపై వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక రైడ్ కోసం ఒకేసారి ఆండ్రాయిడ్ ఫోన్, ఐఫోన్‌లో బుక్ చేస్తే వేరు వేరుగా ఛార్జీలు చూపిస్తున్నట్లు ప్రూఫ్స్‌తో సహా పోస్టులు పెడుతున్నారు. యాపిల్ డివైజ్ యూజర్లకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేసేలా తమ ప్రైసింగ్ అల్గారిథమ్ తయారు చేశారంటూ ఆరోపిస్తున్నారు.

ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ ఇండియా సైతం ఓసారి ప్రయత్నించి చూసింది. చెన్నైలోని మూడు లొకేషన్ల నుంచి ఒకే దూరంలోని గమ్య స్థానాలకు ఐఫోన్, ఆండ్రాయిడ్ డివైజ్‌ల ద్వారా రైడ్స్ కోసం సర్ఛ్ చేసింది. ప్రతి కేసులో ఆండ్రాయిడ్ కంటే ఐఓఎస్ డివైజుల్లోనే ఎక్కువ ఛార్జీలు చూపించినట్లు తేలిందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనం ప్రచురించింది. టీఓఐ ప్రకారం.. చెన్నైలోని మడిపక్కమ్ నుంచి ఫోనిక్స్ మాల్ వెలాచరికి ఆండ్రాయిడ్‌లో రూ.195 చూపించగా ఐఫోన్‌లో రూ.260 చూపించినట్లు తెలిపింది. ఇక అవాడీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కి ఆండ్రాయిడ్‌లో రూ.961, ఐఫోన్‌లో రూ.1010 చూపించినట్లు పేర్కొంది. ఇక టీ నగర్ నుంచి ఎగ్మోర్ వరకు ఆండ్రాయిడ్‌లో రూ.180, ఐఫోన్‌లో రూ.344 చూపించిందని తెలిపింది.

అయితే, ఇలా కావాలని ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. మరో రోజున అవే గమ్య స్థానాలకు రైడ్స్ సర్ఛ్ చేస్తే వేరు వేరు ఛార్జీలు చూపించింది. పైన చెప్పినట్లు సింగిల్ రైడ్స్, తక్కువ దూరం ఉన్న రైడ్స్‌కి అలా జరుగుతున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై స్పందించిన ఉబర్ రైడర్ల ఫోన్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేయాలనే పాలసీ ఏమీ లేదని స్పష్టం చేసింది. అయితే ఛార్జీలు అనేవి రైడ్ బుక్ చేసే సమయం, దూరం, రియల్ టైమ్ డిమాండ్ వంటి అంశాలపై ఆధాపడి ఉంటాయని పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఓలా నుంచి ఎలాంటి స్పందన రాలేదని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది.

అయితే, యాప్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు వినియోగదారులు సమ్మతి ఇవ్వాల్సిన హార్డ్‌వేర్ డేటాను రైడ్ హెయిలింగ్ యాప్స్ ఎలా యాక్సెస్ చేస్తాయనే దాని నుంచి ఈ అసమానతలు ఉత్పన్నమవుతాయని నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ సర్వర్ వినియోగదారుల పరికరానికి అనుగుణంగా ఛార్జీల అంచనాలను సులభంగా రూపొందించగలదని రైడ్ హెయిలింగ్ ప్లాట్ ఫామ్ ఫాస్ట్రాక్ ఎండీ సి అంబిగపతి తెలిపారు. డైనమిక్ ప్రైసింగ్ అల్గారిథమ్ అనేది హార్డ్‌వేర్ వివరాల ఆధారంగా కంపెనీలు ఛార్జీలను సర్దుబాటు చేయడం




జరుగుతుందన్నారు. మరోవైపు.. రైడ్ ధరలు ఫోన్ మోడళ్ల మధ్య వ్యత్యాసానికే పరిమితం కాదని, ఇది తరుచూ యాప్స్ ఉపయోగించే వారికి, ఒకే పరికరంలో ఛార్జీలను పదే పదే తనిఖీ చేసే వారికి సైతం వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వ అగ్రిగేటర్ పాలసీ రూపొందించడంలో పాల్గొన్న ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ నిపుణుడు ఒకరు తెలిపారు.



## స్టాండర్డ్ డిడక్షన్ పెంపు సహా ఏడాదిలో ఎన్నో మార్పులు..

# పన్ను శ్లాబుల్లో మార్పులు..

టాక్స్‌పేయర్లు.. ఎప్పటికప్పుడు ఆదాయపు పన్నుకు సంబంధించిన మార్పుల గురించి తెలుసుకుంటూ ఉండాలి. ముఖ్యంగా టాక్స్ రేట్లు, డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్, టీడీఎస్ వంటి వాటిపై అవగాహన ఉంచుకోవాలి. ఐటీఆర్ ఫైలింగ్‌లో ఇవన్నీ కీలకంగా ఉంటాయని చెప్పొచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వచ్చే సంవత్సరం రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాదిలో వచ్చిన మార్పుల్ని కచ్చితంగా తెలుసుకోవాలి. 2024 సంవత్సరం కొద్ది రోజుల్లో ముగుస్తోంది. అయితే ఈ ఏడాదిలో ఎన్నో మార్పులొచ్చాయి. ముఖ్యంగా ఆర్థిక పర నిర్ణయాల్లో ఎక్కువగా మార్పులు గమనించొచ్చు. కొద్ది రోజుల కిందట యూపీఐ మార్పుల గురించి తెలుసుకున్నాం. దీని గురించి ఇక్కడ తెలుసుకోండి. ఇప్పుడు మనం 2024 సంవత్సరంలో వచ్చిన ఆదాయపు పన్ను మార్పుల గురించి చూద్దాం. 2024 బడ్జెట్ సమయంలో వేతన జీవులకు స్వల్ప ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాత పన్ను విధానాన్ని అస్సలు టచ్ చేయకుండా.. కొత్త పన్ను వేతనంలో పలు కీలక మార్పులు చేసింది. పన్ను శ్లాబుల్లో మధ్యతరగతికి కాస్త ఊరట కలిగేలా మార్పులు చేసింది. ఇంకా స్టాండర్డ్ డిడక్షన్ కూడా కొత్త పన్ను విధానంలోనే పెంచడం విశేషం. వీటిల్లో చాలా వరకు పన్ను చెల్లింపుదారులు మర్చిపోయే అవకాశం ఉంది. అందుకే 2024లో ఏమేం మారాయో ఒకసారి చూద్దాం. వచ్చే ఏడాది ఐటీ రిటర్న్ ఫైలింగ్ సమయంలో ఇది ఉపయోగపడనుంది.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం.. కొత్త పన్ను విధానంలో పన్ను శ్లాబులు మారాయి. రూ. 3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షలపై 5 శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు ఈ ఇన్‌కం బ్రాకెట్‌ను రూ. 3-7 లక్షలకు చేర్చిన సంగతి తెలిసిందే. అంటే ఇక్కడ రూ. 7 లక్షల వరకు ఆదాయంపైనా 5 శాతం పన్నే ఉంటుంది. రూ. 6-9 లక్షల శ్లాబుకు 10 శాతంగా ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు సవరించింది. ఇప్పుడు రూ. 10 లక్షల వార్షికాదాయం ఉన్న వారు కూడా 10 శాతం పన్ను పరిధిలోకే రానున్నారు. పాత విధానంలో ఈ మార్పులేం లేవు. రూ. 10-12 లక్షల ఆదాయవర్గానికి 15 శాతం పన్ను ఉంటుంది. 12-15 లక్షల మధ్య ఆదాయం ఉంటే 20 శాతం టాక్స్ చెల్లించాలి. ఆపైన ఉంటే 30 శాతం టాక్స్ పరిధిలోకి వెళ్తారు. స్టాండర్డ్ డిడక్షన్‌ను కొత్త పన్ను విధానంలో రూ. 50 వేల నుంచి ఇప్పుడు రూ. 75 వేలకు పెంచింది. పాత పన్ను విధానంలో అస్సలు మార్చలేదు. ఇక్కడ ఇది రూ. 50 వేలుగానే ఉంది. ఫ్యామిలీ పెన్షనర్లకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు పెంచింది ప్రభుత్వం. వ్యవసాయేతర స్థిరాస్తి క్రయవిక్రయ ట్రాన్సాక్షన్స్‌లో వాస్తవ ధర, స్టాంప్ డ్యూటీల్లో ఏది ఎక్కువ ఉంటే దానిని పరిగణనలోకి తీసుకొని ఒక శాతం మూలం వద్ద పన్ను కోత విధించాలని స్పష్టం చేసింది. రూ. 50 లక్షలకు మించి విలువ ఉన్నప్పుడు ఇది వర్తిస్తుంది. ఆదాయపు పన్ను వివాదాలకు సంబంధించినటువంటి పరిష్కారాల కోసం వివాద్ సే విశ్వాస్ స్కీంను 2020లో కేంద్రం తీసుకొచ్చింది. దీనిని కొనసాగింపుగా బడ్జెట్‌లో వివాద్ సే విశ్వాస్ 2.0 ను ప్రభుత్వం ప్రతిపాదించింది. మరోవైపు పాన్ కార్డు దరఖాస్తు, టాక్స్ రిటర్న్ ఫైల్ చేసే సమయంలో ఆధార్ నంబర్, ఎన్‌రోల్‌మెంట్ ఐడీ రెండింట్లో ఏదో ఒకటి సరిపోయేది. ఇక మీదట కేవలం ఆధార్ సంఖ్యను మాత్రమే వినియోగించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన బాండ్లపై వచ్చిన వడ్డీకి మూలం వద్ద పన్ను కోత 10 శాతం వర్తిస్తుంది. కంపెనీ షేర్ల బైబ్యాక్ చేసినప్పుడు ఇప్పటి వరకు సంస్థలకు పన్ను బాధ్యత ఉండేది. ఇప్పుడు మాత్రం ఇది వాటాదారులకు బదిలీ అయిందని గుర్తుంచుకోవాలి. అంటే డివిడెండ్ల తరహాలోనే షేర్ల బైబ్యాక్ సమయంలో కూడా పన్ను వర్తిస్తుంది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో కాంట్రాక్టును విక్రయిస్తే .. ఆప్షన్ ప్రీమియంపై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ 0.0625 శాతం నుంచి 0.1 శాతానికి పెరగనుంది. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై ఇది 0.02 శాతంగా ఉంది.

**బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం.. కొత్త పన్ను విధానంలో పన్ను శ్లాబులు మారాయి. రూ. 3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షలపై 5 శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు ఈ ఇన్‌కం బ్రాకెట్‌ను రూ. 3-7 లక్షలకు చేర్చిన సంగతి తెలిసిందే. అంటే ఇక్కడ రూ. 7 లక్షల వరకు ఆదాయంపైనా 5 శాతం పన్నే ఉంటుంది. రూ. 6-9 లక్షల శ్లాబుకు 10 శాతంగా ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు సవరించింది.**

# విమానం బాడీపై బుల్లెట్ల ఆనవాళ్లు.. కజిక్ ప్రమాదం వెనుక కుట్ర

ప్రయాణికులతో వెళ్తున్న విమానం గాల్లో ఉండగా నియంత్రణ కోల్పోవడంతో నేరుగా భూమిపైకి దూసుకువచ్చింది. ఈ క్రమంలోనే భూమిని తాకగానే పేలిపోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ విమానంలో సిబ్బంది, ప్రయాణికులు సహా మొత్తం 67 మంది ఉన్నారు. ఈ ఘోర ప్రమాదంలో 42 మంది ప్రాణాలు కోల్పోగా.. 25 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో కొందరికి స్వల్ప గాయాలు అయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. 11 ఏళ్ల బాలిక, 16 ఏళ్ల బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే, ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కుప్పకూలిన ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 40 మందికి పైగా మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో విమానంలో 67 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బందితో కలిపి మొత్తం 72 మంది ఉన్నారు. వీరిలో 28 మంది



ప్రాణాలతో బయటపడినట్లు న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ వెల్లడించింది.

అజర్ బైజన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని గ్రోజ్నికి వెళ్తోన్న విమానం బుధవారం కజికిస్థాన్‌లోని అక్టావ్‌లో కూలిపోయింది. పక్షి ఢీకొనడంతో పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగిందని రష్యా ఏవియేషన్ చెబుతుండగా.. ప్రమాద దృశ్యాలను చూసిన నెటిజన్లు మాత్రం పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఆ సమయంలో రష్యా - ఉక్రెయిన్ మధ్య దాడులు జరగడమే అందుకు కారణం. దానిని కీవ్‌కు చెందిన డ్రోన్‌గా భావించడం వల్లే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చివేసినట్లు అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులను రష్యా తిప్పికొడుతున్న సమయంలోనే పైలట్ అప్రమత్తమై ఓ కాల్ పంపించారని కొన్ని మీడియా సంస్థల కథనాలు పేర్కొన్నాయి. అలాగే కొన్ని చిత్రాల్లో విమానం బాడీపై బుల్లెట్ ఆనవాళ్లు కనిపించినట్లు వెల్లడించాయి. అయితే, ఈ కథనాలపై కజఖ్‌స్థాన్ డిప్యూటీ ప్రధానిని మీడియా ప్రశ్నించగా కచ్చితమైన సమాధానం రాలేదు.

పక్షి ఢీకొట్టిన తర్వాత అత్యవసర పరిస్థితి తలెత్తడంతో.. విమానాన్ని అక్టావ్‌కు దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేయాలని పైలట్లు భావించారని రష్యా పౌర విమానయాన ప్రాధికార సంస్థ 'రొసావియాత్సియా' తెలిపింది. అత్యవసర ల్యాండింగ్ క్రమంలో విమానం నియంత్రణ కోల్పోయిందని,. అక్టావ్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఏటవాలుగా కిందకు దిగి నేలను బలంగా ఢీకొట్టిందని వెల్లడించింది. దీంతో విమానం ముక్కలై.. మంటలు చెలరేగాయని పేర్కొంది. ఈ ప్రమాదం తాలూకు వీడియోలు సోషల్‌మీడియా వైరల్‌గా మారాయి.

మరోవైపు, ప్రపంచమంతా క్రిస్మస్ పండగని జరుపుకుంటుంటే రష్యా, ఉక్రెయిన్ మాత్రం ఢీ అంటే ఢీ అంటూ దాడులకు పాల్పడ్డాయి. ఉక్రెయిన్‌లోని ప్రధాన విద్యుత్తు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని 70కిపైగా క్షిపణులు, 100కుపైగా డ్రోన్లతో రష్యా విరుచుకుపడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ఈ వివరాలను వెల్లడించారు. రష్యా ప్రయోగించిన వాటిలో బాలిస్టిక్ మిసైల్స్ కూడా ఉన్నాయని తెలిపారు. తాము కనీసం 50 క్షిపణులు, పలు డ్రోన్లను కూల్చివేసినట్లు వెల్లడించారు. అటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉద్దేశపూర్వకంగానే క్రిస్మస్ రోజున తమపై దాడులు జరిపించారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలిడిమీర్ జెలెన్‌స్కీ ఆరోపించారు.

# భారత్ నెత్తిన చైనా మరో బాంబ్..

## టిబెట్ వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోపవర్ డ్యామ్

ప్రపంచలోనే అత్యంత పెద్ద హైడ్రో ప్రాజెక్ట్ చైనాలో ఉంది. యాంగ్జి కియాంగ్ నదిపై నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్ వల్ల భూమికి భారీ ముప్పు ఉందని, ఇది భూమిని ప్రభావితం చేస్తోందని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. దీని వల్ల భూభ్రమణ వేగం తగ్గిపోయిందని తెలిపింది. ఇక, ఈ ప్రాజెక్ట్ కారణంగా జీవారణం కూడా దెబ్బతింది. ఈ క్రమంలో చైనా దీనికి మూడు రెట్ల సామర్థ్యంతో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతోంది.

సరిహద్దుల్లో పాకిస్థాన్ కంటే చైనా రూపంలోనే పెను ప్రమాదం పొంచి ఉంది. ఓవైపు వివాదాలను పరిష్కరించుకుందామని చెబుతూనే.. ఇంకోవైపు కొత్త సమస్యలను సృష్టిస్తోంది. తాజాగా, జలవిద్యుత్ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి డ్రాగన్ ఆమోదం తెలిపింది. సరిహద్దుల్లోని టిబెట్‌లో యార్లంగ్ జంగ్పో నది (బహ్మపుత్ర) సామర్థ్యాన్ని అలాగే ప్రత్యేకమైన ఇంజనీరింగ్ సవాళ్లను అందిస్తుంది. ఇంజినీరింగ్ ఖర్చులతో సహా నిర్మాణ వ్యయం త్రీ గోర్జెస్ డ్యామ్ (254.2 బిలియన్ యువాన్లు (%వి%34.83 బిలియన్లు)కు కంటే నాలుగు రెట్లు అధికంగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

అయితే, ఈ ప్రాజెక్ట్ వల్ల టిబెట్ పీఠభూమిలోని పర్యావరణంతో పాటు ఎంతమంది ప్రజలు ప్రభావితవుతారనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. కానీ చైనా అధికారుల ప్రకారం.. చైనా జలవిద్యుత్ సామర్థ్యంలో మూడింట ఒక వంతు మాత్రమే ఉండే టిబెట్‌లోని ప్రాజెక్టులు...పర్యావరణంపై లేదా దిగువకు నదీ ప్రవాహాలపై పెద్ద ప్రభావం ఉండదు. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌లు మాత్రం ఈ డ్యామ్ గురించి ఆందోళన లేవనెత్తుతాయి. ఈ ప్రాజెక్ట్ స్థానిక జీవావరణాన్ని మాత్రమే కాకుండా బ్రహ్మపుత్ర



దిగువ భాగంలో ఈ ప్రాజెక్ట్ నిర్మించనున్నట్లు అక్కడి మీడియా కథనాలు ప్రచురించాయి. ఈ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో చైనాకు చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనావేసింది. ప్రస్తుతం అతి పెద్ద డ్యామ్ త్రీగోర్జెస్ సామర్థ్యం కంటే (88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్) మూడు రెట్లు అధికం.

చైనా ఉమ్మడి లక్ష్యాలు, ఉద్దీపన పరిశ్రమలైన ఇంజినీరింగ్, టిబెట్‌లో ఉద్యోగ కల్పనలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుందని చైనా అధికారిక వార్త ఏజెన్సీ జున్హు నివేదించింది. యార్లంగ్ జంగ్పో నది కేవలం 50 కిలోమీటర్ల తక్కువ పరిధిలోనే 2000 మీటర్ల ఎత్తు నుంచి మైదానంలోకి ప్రవేశిస్తుంది. ఇది భారీ ఎత్తున జలవిద్యుత్ నది ప్రవాహం, గమనాన్ని కూడా మార్చే అవకాశం ఉంది. ఇప్పటికే దీనికి ఎగువ ప్రాంతంలో చైనా జలవిద్యుత్ ప్రాజెక్ట్‌లు నిర్మించింది. టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది.. భారత్‌లోకి అసోం ద్వారా ప్రవేశించి.. తర్వాత బంగ్లాదేశ్ మీదుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు అత్యంత కీలకమైన ఈ నదీ జలాల ప్రవాహం, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనాల మధ్య ఒప్పందం ఉంది. అసోం దుఃఖదాయినిగా గుర్తింపు పొందిన బ్రహ్మపుత్రకు వర్షాకాలంలో విపరీతమైన వరదలు వస్తుంటాయి. అసోం, బంగ్లాదేశ్‌లో అపార నష్టం వాటిళ్లుతుంది. ఒకవేళ, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే భారత్‌కు ఇబ్బందికర పరిస్థితి నెలకుంటుంది.



# సిరియాలో హింసాత్మక ఘర్షణలు..

సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు మరణశిక్ష విధించిన ఓ అధికారిని ప్రస్తుత ప్రభుత్వం అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించింది. ఈక్రమంలోనే పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఓవైపు బలగాలు కాల్పులు జరుపుతుంటే మరోవైపు సాయుధులు ఎదురు కాల్పులు జరపారు. ఈ ఘటనలో మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలే తిరుగుబాటుదారులు సిరియాను వారి అధీనంలోకి తీసుకోగా.. అధ్యక్షుడు బషల్ అల్ అసద్ అక్కడి నుంచి రష్యాకు పారిపోయారు. ఇక అప్పటి నుంచి కొత్త ప్రభుత్వమే సిరియాను పాలిస్తోంది. అన్ని గొడవలు తగ్గి దేశం శాంతియుతంగా నడుస్తుందనుకుంటే.. పలు చోట్ల హింసాత్మక ఘటనలు ఇంకా చెలరేగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మాజీ అధ్యక్షుడు అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు అన్యాయంగా మరణశిక్ష విధించిన ఓ అధికారిని అరెస్ట్ చేసేందుకు కొత్త ప్రభుత్వంలోని బలగాలు వెళ్లాయి. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 17 మంది చనిపోగా.. 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.

**అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.**

అసద్ దేశం విడిచి పారిపోయిన తర్వాత నుంచి దేశాధ్యక్ష పదవిని అబు మహ్మద్ అల్ జోలానీ చేజిక్కించుకున్నారు. ఈ ఘటనలో సిరియా ప్రజలు అంతా పండుగ చేసుకున్నారు. 50 ఏళ్లుగా కుటుంబ నియంత పాలను చూశామని.. ఇప్పుడు స్వేచ్ఛగా బతకొచ్చు అనుకుంటూ కలలు కన్నారు. ఆ దిశగానే అల్ జోలానీ ప్రభుత్వం కూడా అడుగులు వేసింది. కానీ తాజాగా జరిగిన ఓ ఘటనలో మరోసారి హింస చెలరేగింది. ముఖ్యంగా అసద్ పాలన సమయంలో సైనిక న్యాయ విభాగం డైరెక్టర్, ఫీల్డ్‌కోర్ట్ చీఫ్‌గా మహమ్మద్ కంజో హాసన్ బాధ్యతలు నిర్వహించారు.

అయితే మహమ్మద్ కంజో హాసన్ అన్యాయంగా అనేక మంది ఖైదీలకు మరణశిక్షలు విధించారని ఆరోపణలు ఎదుర్కుంటున్నారు. అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.

దీంతో కొత్త ప్రభుత్వంలోని మొత్తం 14 మంది జనరల్ సెక్యూరిటీ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే ముగ్గురు సాయుధులు కూడా మృతి చెందారు. అంతేకాకుండా మరో 10 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమాన్ రైట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇదిలా ఉండగా.. అసద్ పాలన సమయంలో చివరి 13 ఏళ్లలోనే మొత్తం 5 లక్షలకు పైగా ఖైదీలకు మరణ శిక్షలు విధించారు. దీన్ని చూస్తుంటేనే అసద్ పాలనలో ఎన్ని దుర్మార్గాలు జరిగాయో, ప్రజలపై ఎంత కఠినంగా వ్యవహరించారో అర్థం అవుతుంది.



# పరగడుపున ఈ జ్యూస్ తాగితే ఈజీగా బరువు తగ్గుతారు..





బరువు తగ్గే విషయంలో చాలా మంది కొన్ని తప్పులు చేస్తుంటారు. సరిగ్గా తినకపోవడం, తక్కువగా తినడం ఇలా చేస్తుంటారు. దీని వల్ల హెల్త్ పాడైపోతుంది. దీని బదులు తింటూనే బరువు తగ్గండి. అందుకోసం విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉండి కేలరీలు తక్కువగా ఉండే ఫుడ్‌ని ఎంచుకోండి. అందులో పండ్లు కూడా ముఖ్యమే. వీటితో జ్యూస్ చేసుకుని తాగితే బరువు తగ్గుతారు. అందులో ద్రాక్షరసం కూడా ఒకటి. మరి ఈ జ్యూస్‌ని ఎలా చేయాలి. ఎలా వర్క్ అవుతుందో పూర్తిగా తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు.. ద్రాక్ష : అరకప్పు, ఉప్పు : పావు చెంచా, పసుపు : కొద్దిగా అల్లం : చిన్న ముక్క, నిమ్మకాయ : 1, పుదీనా : 15 ఆకులు.

తయారీ విధానం.. ముందుగా ద్రాక్ష పళ్ళని కడగాలి. వీటిపై చాలా కెమికల్స్ ఉంటాయి కాబట్టి, నీటితో బదులు ఓ గిన్నెలో నీరు పోసి పసుపు, ఉప్పు వేసి ద్రాక్ష పళ్ళని పదినిమిషాలు నానబెట్టాలి. తర్వాత వాటిని బాగా కడిగి మిక్సీజార్‌లో వేసి పుదీనా, నిమ్మరసం, అల్లం తురుము, కొద్దిగా ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసి వడకట్టాలి.

ఆ తర్వాత పులుపుని బట్టి కావాల్సినంత నీటిని కలపాలి. దీనికి చక్కెర, తేనె కలపకూడదు. ప్రతిరోజూ కూడా ఖాళీ కడుపుతోనే ఈ డ్రింక్ తాగితే త్వరగా బరువు తగ్గుతారు. బాడీలోని ట్యాక్సిన్స్, వ్యర్థాలను తొలగించి డీటాక్స్ చేయడంలో, బాడీలోని అనవసరమైన కొవ్వు పేరుకుకపోకుండా చేయడంలో ఈ జ్యూస్ హెల్ప్ చేస్తుంది.

ద్రాక్షలోని పోషకాలు.. ద్రాక్షలో చక్కెర ఉంటుంది 100 గ్రాముల ద్రాక్షలో కేవలం 6 గ్రాముల చక్కెర ఉంటుంది. కేలరీలు మాత్రం చాలా తక్కువ. 100 గ్రాముల ద్రాక్షలో 67 నుంచి 71 గ్రాముల కేలరీలు ఉంటాయి. కొవ్వు పదార్థాలు ఉండవు. ఇందులోని పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్, కరిగే పీచు పదార్థాలన్నీ కూడా బాడీలోని కొవ్వుని కరిగించి బరువుని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది.


బరువు తగ్గించడంలో నిమ్మకాయ.. విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లలో నిమ్మకాయ ఒకటి. ఇందులో బాడీకి అవసరమైన విటమిన్స్, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది బాడీలోని కొవ్వుని కరిగించి ఊబకాయాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. రోజూ ఓ గ్లాసు నిమ్మరసం తీసుకుంటే బాడీలో జీవక్రియలు పెరిగి శరీర బరువు తగ్గుతుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కడుపు, ప్రేగుల్లో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. ప్రేగు కదలికలను మెరుగ్గా చేస్తాయి. ఇది బాడీలోని చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించి శరీర బరువుని తగ్గించడంలో సాయపడుతుంది. ఊబకాయం, గుండె సమస్యలు ఉన్నవారు అల్లాన్ని ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సమస్యల్ని తగ్గించుకోవచ్చు.

పుదీనా నోటితో పాటి బాడీని కూడా రిఫ్రెష్ చేస్తుంది. జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. బాడీలో జీవక్రియను పెంచుతుంది. కేలరీలు లేకుండా బరువు తగ్గడానికి సాయపడే ఫుడ్స్‌లో పుదీనా ఒకటి. దీనిని మీ ఫుడ్‌లో చేర్చడం వల్ల స్పీడ్‌గా బరువు తగ్గుతారు. వీటన్నింటి కలయిక వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

# తగ్గాలనుకుంటున్నారా..?

వెయిట్ లాస్ జర్నీ సక్సెస్ అవ్వడానికి.. హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ పునాది అనొచ్చు. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేయడం ఆరోగ్యానికి ఎంతో అవసరం. అది మన శరీరంలో జీవక్రియలకు దోహదం చేస్తుంది. మన రోజువారీ పనులు చేసేందుకు శక్తిని అందిస్తుంది. మన భారతదేశంలో ఎన్నో హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ ఆప్షన్స్ ఉన్నాయి. ఉదయం పూట మనం తీసుకునే ఆహారం పోషకాలతో నిండి ఉండాలని, మనల్ని ఎక్కువసేపు సంతృప్తిగా ఉంచేవి ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గడానికి మీకు సహాయపడే ఆరు ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ కాంబినేషన్స్ ఈ స్టోరీలో చూద్దాం.





ఓట్స్, పెరుగు, బెర్రీస్.. ఓట్స్‌లోని అధిక ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. ఓట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇది బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ పేగు ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. బెర్రీస్‌లో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీరు ఉదయం పూట ఓట్స్‌లో పెరుగు, బెర్రీస్ కలుపుకుని తింటే.. త్వరగా వెయిట్ లాస్ అవుతారు.

అటుకులు, మొలకలు.. అటుకుల్లో గ్లూకోజ్, క్యాలరీలు, కొవ్వుల్లాంటి బరువు పెంచే పదార్థాలు అసలు ఉండవు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు వెంటనే దీనిని తమ ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమం. అటుకలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.. ఇది రక్తహీనత సమస్యలున్న వారికి ఇది మంచి ఆహారం. ఇందులో ఫైబర్ సమృద్ధిగా ఉండడంతో తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని ఎ, బి, సి, కె-విటమిన్లు, ప్రొటీన్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకల్లో విటమిన్లు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. అటుకులు, మొలకల కాంబినేషన్.. మీమ్మల్ని రోజంతా యాక్టివ్‌గా, నిండుగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్

ఇడ్లీ, చట్నీ, సాంబార్..ఇడ్లీని ఆవిరిలో వండుతారు. దీనిలో కొవ్వు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. సాంబార్ పప్పు, రకరకాల కూరగాయలతో తయారు చేస్తారి. దీనిలో ప్రొటీన్, ఫైబర్, పోషకాలు మెండుగా ఉంటాయి. కొబ్బరి, వేరుశనగ వంటి చట్నీలలోనూ ప్రొటీన్, మంచి కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు.. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి.

డాలియా, కూరగాయలు..డాలియాలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. దీన్ని ఇంకా హెల్తీగా మార్చడానికి కూరగాయలు ఎక్కువగా వేయండి. కూరగాయలలో మినరల్స్, విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇది మిమ్మల్ని సంతృప్తికరంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. వీట్ బ్రెడ్, గుడ్డు..గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. హెూల్ వీట్‌బ్రెడ్ ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను అందిస్తుంది. ఈ కాంబినేషన్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది.

క్వినోవా ఉప్మా.. శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు క్వినోవాలో ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా లభించే ఈ ధాన్యంలో.. మెగ్నీషియం, కాపర్ వంటి ఖనిజాలూ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# పంటి నొప్పిగా ఉందా..















చాలా కారణాల వల్ల కొంతమందికి దంత సమస్యలు, చిగుళ్ళ సమస్యలు ఎదురైతే. ఇందులో నోటి శుభ్రత లేకపోవడం, ముఖ్యంగా రాత్రుళ్ళు భోజనం తర్వాత నోటిని క్లీన్ చేయకపోవడం ఉంటాయి. ఈ కారణాల వల్ల నోటిలోనే బ్యాక్టీరియా పెరిగి దంతాల ఆరోగ్యం పాడవుతుంది. దీంతో భరించలేని నొప్పి కూడా వస్తుంది. అయితే, ఈ నొప్పి అనేది రాత్రుళ్ళు వస్తే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించొచ్చు. వీటి వల్ల చాలా వరకూ సమస్యని తగ్గించుకోవచ్చు. అవేంటో మరి ఇప్పుడు చూద్దాం.

వెలగపండు.. వెలగపండుని దేవుళ్ళకి ప్రసాదంగా సమర్పిస్తారు. ఈ ఫ్రూట్‌ని సిరప్‌లా చేసి తాగడం మంచిది. ఈ పండులో క్యాన్సర్, మధుమేహం, ఊబకాయం, దంతాలు, చిగుళ్ళ సమస్యలు దూరమవుతాయి. కాబట్టి పంటినొప్పిగా ఉన్నప్పుడు ఈ పండుని తీసుకోండి.

పిప్పర్‌మెంట్ ఆయిల్.. పుదీనా ఆకుల్లో మెంథాల్ అనే సహజ సమ్మేళనం పుష్కలంగా ఉంటుంది. దీనిని వాడడం వల్ల నొప్పి తగ్గుతుంది. దీనిని వాడి సమస్య తగ్గేందుకు ముందుగా కొబ్బరి నూనెలో ఆరు చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ కలపండి. ఈ నూనెలో దూదిని ముంచి నొప్పి ఉన్న పంటి రాయండి. ఇలా చేస్తే కచ్చితంగా నొప్పి తగ్గుతుంది.

ఉప్పు నీటితో.. దంతసమస్యల్ని దూరం చేయడంలో ఉప్పు నీరు కూడా కీ రోల్ పోషిస్తాయి. ఇందుకోసం ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ టీ స్పూన్ ఉప్పు కలపండి. దీనిని నోటిలో వేసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించండి. దీని వల్ల చిగుళ్ళ సమస్యలు దూరమవుతాయి.

నేరేడు పండు.. వీటిని చూడగానే చాలా మందికి నోరూరిపోతుంటుంది. వీటిని తినడం వల్ల ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. ముఖ్యంగా నోటి దుర్వాసన దూరమై చిగుళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ పండులో విటమిన్ ఎ, సిలు పుష్కలంగా ఉండడం వల్ల నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

అతిమధురం.. దీనిని వాడడం వల్ల మన శరీరంలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఆయుర్వేద నిపుణుల ప్రకారం తియ్యగా ఉండే ఈ మూలిక పంటి నొప్పి, పొడి దగ్గు, గొంతు నొప్పి, షుగర్ వంటి సమస్యలు దూరమవుతుంది. ఏం చేయాలంటే.. రాత్రి పడుకునే ముందు ఓ గ్లాసు నీటిలో అతి మధురం ముక్కని నానబెట్టి ఉదయాన్నే ఆ నీటితో పుక్కిలించాలి. ఇలా చేయడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు దూరమవుతాయి.

వేపాకులు.. వేప..ఈ అద్భుత మూలిక చాలా చేదుగా ఉంటుంది. ఇది అన్ని విధాలుగా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా సమస్యలతో పోరాడడానికి హెల్ప్ చేస్తాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం, వేపాకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు, యాంటీ వైరల్ లక్షణాలతో నిండి ఉన్నాయి. అందుకే, ఆయుర్వేదంలో దీనిని దంతసమస్యలకి ట్రీట్‌మెంట్‌గా వాడతారు. ఇన్ని ఆరోగ్య గుణాలున్న వేపాకులని కొద్దిగా నమిలి తినాలి. దీని వల్ల దంత, చిగుళ్ళ సమస్యలతో పాటు, నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. అయితే, ఈ టిప్స్ వాడినప్పుడు ఫలితం లేకపోతే వెంటనే డాక్టర్‌ని కలిసి సమస్య గురించి అడిగి ట్రీట్‌మెంట్ తీసుకోవడం ఉత్తమం.

# క్యాన్సర్‌కు చెక్ పెట్టవచ్చు..!

క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది ప్రాణాలను బలగొంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మరణాలకు.. రెండవ ప్రధాన కారణం క్యాన్సర్. క్యాన్సర్ మన శరీరంలో ఎక్కడైనా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. వంశపారపర్యంగా వచ్చే క్యాన్సర్లు రాకుండా ఆపడం కొంచెం కష్టమే.. జీవనశైలి కారణంగానూ కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. మీ లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేస్తే ఈ క్యాన్సర్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, స్మోకింగ్, ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, వ్యాయమం చేయడం వంటి అలవాట్లతో.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ పెరుగుదలను నిరోధించే సామర్థ్యం ఉన్న ఖనిజాలు, విటమిన్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఈ విటమిన్లు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ వల్ల శరీర




కణాలను రక్షించడానికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ అభివృద్ధికి దోహద పడతాయి. విటమిన్ సి, ఇ మ్యూటాజెనిసిస్, కార్సినోజెనిసిస్‌ను నిరోధించే సామర్థ్యం ఉంది. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను, క్యాన్సర్ కారకం-ప్రేరిత నష్టాన్ని ఆపుతాయి.పండ్లు, సిట్రస్ పండ్లు, క్యారెట్లు, పాలకూర, బ్రకోలీ, నట్స్ వంటి ఆహార పదార్థాలలో ఈ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ డైట్‌లో ఎక్కవగా చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చు.

విటమిన్ డి.. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి, ఎముకలను బలంగా ఉంచడానికి విటమిన్ డి ముఖ్యం. విటమిన్ డి స్థాయిలు తగినంత ఉంటే.. కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనాలను చెబుతున్నారు. విటమిన్ డి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకునే వ్యక్తులు మెలనోమా, కొలొరెక్టల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని అధ్యయనాలు కనుగొన్నాయి. విటమిన్ డి తగినంత పొందడానికి రోజూ ఉదయం, సాయంత్రం 10 నిమిషాల పాటు.. సూర్యరశ్మిలో ఉండాలి. సాల్మన్, మారేరెల్ వంటి ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి. విటమిన్ కె.. విటమిన్ కె కు క్యాన్సర్ వ్యతిరేక లక్షణాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. విటమిన్ కె క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాలె, పాలకూర వంటి ఆకు కూరల్లో విటమిన్ కె సమృద్ధిగా ఉంటాయి. సెలీనియం ఒక ట్రేస్ మినరల్, ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మరమ్మత్తులో సెలీ నియం సహాయపడుతుంది. కోక్రాన్‌లో 13 అధ్యయనాల సమీక్షలో, అత్యధిక సెలీనియం తీసుకునే సమూహాలలో 31% క్యాన్సర్ ప్రమాదాన్ని, 45% క్యాన్సర్ మరణాల ప్రమాదాన్ని తగ్గించింది. సెలీనియం బ్రెజిలియన్ గింజలు, సీఫుడ్, కొబ్బరి, తృణధాన్యాలు వంటి ఆహారాలలో సమృద్ధిగా ఉంటుంది. జింక్.. రోగనిరోధక పనితీరు, కణాల పెరుగుదలకు జింక్ అవసరం. జింక్ ఆక్సికరణ ఒత్తిడిని నియంత్రించడానికి కీలకపాత్ర పోషిస్తాయి. క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. అయితే, అధిక మోతాదులో జింక్ తీసుకుంటే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మెగ్నీషియం.. మెగ్నీషియం శరీరంలోని వందలాది జీవరసాయన ప్రతిచర్యలలో పాల్గొంటుంది. మన ఆరోగ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# ఈ ఆకులతో ప్యాక్ వేస్తే..





కాలంతో సంబంధం లేకుండా ప్రతీ సీజన్‌లో లభించే పండ్లలో జామకాయ ఒకటి. తక్కువ ఖర్చులో లభించే ఈ పండ్లతో ఆరోగ్యానికి ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడం, జీర్ణ వ్యవస్థకు మేలు చేయడం వంటి ఎన్నో లాభాలు ఉన్నాయి. జామ కాయలలోనే కాదు.. జామ ఆకులలోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

జామ ఆకులు.. సౌందర్య పోషణకూ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు మెండుగా ఉంటాయి. వీటితో పాటు పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్స్, టానిన్ కెమికల్స్ ఉంటాయి. బ్యూటీ కేర్ జామ ఆకులు ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

బ్లాక్‌హెడ్స్‌కు చెక్ పెడుతుంది..! బ్లాక్‌హెడ్స్ సమస్యకు జామాకులతో సులభంగా చెక్ పెట్టవచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతేమొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే బ్లాక్ హెడ్స్ దూరం అవుతాయి.

జిడ్డు చర్మం ఉంటే..జిడ్డు చర్మం ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంటారు. మీరు జిడ్డు చర్మం కారణంగా బాధపడుతుంటే.. గుప్పెడు జామాకులను మెత్తగా నూరి, దానికి రెండు చెంచాల నిమ్మరసం కలిపి ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి చన్నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే.. జిడ్డు పోయి.. తాజాగా ఉంటారు.?





మొటిమలను నివారిస్తాయి.. ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

స్కిన్ ఇరిటేషన్ ఉంటే.. కప్పు మరిగే నీటిలో గుప్పెడు జామాకులను వేసి పది నిమిషాలు ఉడికించాలి. ఈ నీటిని వడకట్టి చల్లారాక స్ప్రే బాటిల్‌లో నింపాలి. చర్మం ఇరిటేటింగ్‌గా ఉన్నప్పుడు దీన్ని కాస్త చల్లితే సరి. దీన్ని స్కిన్ ఇరిటేషన్ ఉన్నప్పుడు చల్లుకోండి.

# విశ్వంభర రామగీతం

చిరంజీవి



చిరంజీవి కథానాయకుడిగా... యు.వి.క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'విశ్వంభర'. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మాతలు. కునాల్ కపూర్ కీలకపాత్ర పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమాలోని 'రామ... రామ...' అంటూ సాగే పాటని ఈ నెల 12న విడుదల చేస్తున్నారు. ప్రత్యేకమైన పోస్టర్‌తో ఈ విషయాన్ని ప్రకటించాయి సినీ వర్గాలు. భక్తి ప్రధానంగా సాగే ఈ పాట, చిత్రీకరణ మనసుల్ని హత్తుకునేలా ఉంటుందని... ఈ పాటతోనే ప్రచార కార్యక్రమాల్ని మొదలుపెట్టినట్టు సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: ఛోటా కె.నాయుడు, ప్రొడక్షన్ డిజైన్: ఎ.ఎస్.ప్రకాశ్.

# ప్రియాంకని సంప్రదించారా?

అల్లు అర్జున్ – అట్లీ కలయికలో తెరకెక్కనున్న సినిమాని ఇటీవలే అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా చర్చల దశలో ఉన్నప్పుడే పలు విషయాలు ప్రచారంలోకి వచ్చాయి. అల్లు అర్జున్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని, ఇందులో హాలీవుడ్‌లోనూ రాణిస్తున్న బాలీవుడ్ తార ప్రియాంక చోప్రా నటిస్తున్నారని.. ఇలా ఎన్నో సంగతులు వినిపించాయి. వీటిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సినిమాని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిస్తున్నారు. ప్రపంచ మార్కెట్‌పై దృష్టిపెట్టి తీస్తున్న సినిమా కావడంతో, హాలీవుడ్‌లో గుర్తింపున్న ప్రియాంక చోప్రా ఎంపికపైన దృష్టిపెట్టే అవకాశాలే ఎక్కువనేది పరిశ్రమ వర్గాల మాట. ప్రియాంక ఇప్పటికే మహేశ్‌బాబు – రాజమౌళి కలయికలో రూపొందుతున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. మరి అల్లు అర్జున్ సరసన కూడా ఆమె మెరుస్తారా అనేది చూడాలి. సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్న అల్లు అర్జున్ – అట్లీ కలయికలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది చివరి నుంచి ప్రారంభం అవుతుంది.



# విజయ యాత్రకు చిన్న విరామం



వరుసగా మూడు బ్లాక్ బస్టర్స్ సొంతం చేసుకుని... ఇండియాస్ నంబర్ ఒన్ హీరోయిన్ ట్యాగ్ రెడీ చేసుకుంటున్న తరుణంలో "సికందర్" చిత్రం రష్మిక కెరీర్ కి స్పీడ్ బ్రేకర్ గా నిలిచింది. అయితేనేం... రష్మిక చేతిలో ప్రస్తుతం 4 సినిమాలున్నాయి. వాటిలో ఒకటి.. రష్మిక స్టార్ డమ్ కు అద్దం పట్టే హీరోయిన్ ఓరియంటెడ్ ఫిల్మ్ కావడం గమనార్హం. "గర్ల్ ఫ్రెండ్" కాకుండా "కుబేర, థామా, రెయిన్ బో" చిత్రాలు వివిధ దశల్లో ఉండగా... డిస్కషన్ దశలో ఓ రెండు భారీ బడ్జెట్ చిత్రాలు ఉండడం గమనార్హం!!



# కేన్స్‌కు జాన్వీ చిత్రం.. భారతీయ సినిమా ప్రపంచాన్ని ఆకర్షిస్తోందంటూ పోస్ట్

నీరజ్ ఘైవాన్ దర్శకత్వంలో వచ్చిన రెండో చిత్రం 'హోమ్ బౌండ్'. ఈ సినిమాలో ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడీ సినిమా ఈ ఏడాది కేన్స్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయంపై ఆనందం వ్యక్తంచేస్తూ జాన్వీకపూర్ పోస్ట్ పెట్టారు.

"భారతీయ సినిమా ప్రపంచాన్ని ఆకర్షించే క్షణాలివి. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' సందడి చేయనుంది. ఇది మా టీమ్‌కు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి. దీన్ని మీ అందరి ముందుకు తీసుకురావడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ఇక ఈ ఏడాది కేన్స్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం. దీనిపై నిర్మాత కరణ్ జోహార్ కూడా స్పందించారు. 'భారతీయ సినిమా శక్తికి 'హోమ్ బౌండ్' నిదర్శనం. మన కథల గొప్పతనం ప్రపంచానికి తెలుస్తోంది. ఈ విజయం మనం చిత్ర పరిశ్రమది. రానున్న చిత్రాలకు ఇది ఆశాకిరణం' అని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.


హైదరాబాద్‌కు చెందిన నీరజ్ దర్శకత్వంలో వచ్చిన తొలి చిత్రం కూడా కేన్స్‌లో ప్రదర్శించారు. 2015లో ఇండస్ట్రీకి వచ్చిన ఆయన 'మసాన్' చిత్రం తెరకెక్కించారు. రిచా చద్దా, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2015లో కేన్స్‌లో ప్రదర్శించారు. ఇప్పుడు రెండో సినిమా కూడా ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపిక కావడంతో ఆయన్ని అందరూ అభినందిస్తున్నారు. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఈ ఏడాది మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనుంది. ఈ చిత్రోత్సవాలకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు గురువారం వెల్లడించారు.

# సూపర్ నేచురల్ ప్రేమకథ



దేవన్ హీరోగా నటిస్తూ.. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'కృష్ణ లీల'. తిరిగొచ్చిన కాలం.. అన్నది ఉపశీర్షిక. జి.జ్యోత్స్న నిర్మాత. ధన్య బాలకృష్ణన్ కథానాయిక. ఈ చిత్ర టైటిల్, మోషన్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ వేడుకలో హీరో నిఖిల్‌తో పాటు ఎల్వీ గంగాధర్ శాస్త్రి, ఛోటా కె.నాయుడు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మాట్లాడుతూ.. "మోషన్ పోస్టర్ నాకు బాగా నచ్చింది. దీంట్లో దేవన్ పాత్రలోని భిన్న కోణాలు చాలా నచ్చాయి. సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఈ చిత్రం నిజంగా ఓ అద్భుతం. జీవితంలో ప్రతి ఒక్కర్నీ కనెక్ట్ చేసే అంశాలు దీంట్లో ఉన్నాయి" అన్నారు నిర్మాత జ్యోత్స్న. హీరో, దర్శకుడు దేవన్ మాట్లాడుతూ.. "ఇదొక సూపర్ నేచురల్ లవ్‌స్టోరీతో రూపొందుతోంది. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుంది. ఈ చిత్ర విషయంలో ఛోటా కె.నాయుడు, గంగాధర్ శాస్త్రి విలువైన సూచనలిచ్చారు" అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముత్యాల, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త దర్శకుడితో..?



అగ్ర కథానాయకుడు నాగార్జున నుంచి సోలో సినిమా వచ్చి చాలా రోజులైంది. 'నా సామిరంగ' తర్వాత ఆయన మరో సినిమా చేయలేదు. ధనుష్‌తో కలిసి 'కుబేర', రజనీకాంత్‌తో కలిసి 'కూలీ'లో నటిస్తున్నారు. అయితే ఈ మధ్యే ఆయన సోలోగా చేయనున్న సినిమాపై ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఓ కొత్త దర్శకుడు చెప్పిన కథకి పచ్చజెండా ఊపినట్టు తెలుస్తోంది. కథపై ఇంకొన్ని చర్చలు జరిపాక ఆయన ఈ సినిమాని ప్రకటించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,